# ఉత్కంఠకు వారం.. అభ్యర్థులకు భారం..!

**(మొదటి పేజీ తరువాయి ) :**
పోలింగ్ రోజు ఆయా పార్టీలకు చెందిన ఏజెంట్లు, విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులు, సిబ్బంది మాక్ పోలింగ్‌లో పాల్గొని ఓట్లు వేయాలని ఎన్నికల సంఘం(ఈసీ) ఆదేశాలు జారీ చేసింది.అయితే ఆ రోజు ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్ ప్రారంభించి 7 గంటల్లోపు పూర్తి చేయాలని, ఆ తరువాత రెగ్యులర్ పోలింగ్ నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి ఆదేశించారు. కానీ పోలింగ్ రోజు అనేక అవాంతరాల కారణంగా అత్యధిక పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రారంభించడంలో తీవ్ర జాప్యం జరిగిన విషయం తెలిసిందే..ఈవీయంలు మొరాయించిన క్రమంలో ఓటర్ల నుంచి ఒత్తడి పెరగడంతో కొన్నిచోట్ల మాక్ పోలింగ్ నిర్వహించకుండానే పోలింగ్ కొనసాగించినట్లు ఎన్నికల విధుల్లో భాగస్వాములైన కొందరు ఉద్యోగుల ద్వారా తెలిసింది.మాక్ పోలింగ్ నిర్వహించిన తరువాత ఆ ఓట్లను తొలగించి తిరిగి ఈవియంల పవర్ బంద్ చేసి మళ్లీ ఆన్ చేసి పోలింగ్‌ను ప్రారంభించాలి..కానీ ఈవియంలు మొరాయించడంతో పాటు పవర్ సరిగా లేని కారణంగా పోలింగ్ ప్రారంభించకుండా నేరుగా రెగ్యులర్ పోలింగ్ కొనసాగించారనే అభిప్రాయం ఆ వర్గాల నుంచి అక్కడక్కడా వినిపిస్తోంది.దీంతో ఈవియంలపై సరైన అవగాహన కలుగలేదని చెప్పవచ్చు..ఈ నేపథ్యంలో మాక్ పోలింగ్‌లో లోపాలు జరిగి ఉంటాయని పోలింగ్ అధికారులు అభిప్రాయపడుతున్నారు..ఈ పరిస్థితుల్లో 17సీ ఫారంలో నమోదు చేసిన ఓట్లు, ఈవీయంల రిజల్ట్ బటన్ నొక్కిన తరువాత కనిపించే ఓట్లు సమానంగా లేకపోతే ఎలా అనే సందిగ్ధం ఆ వర్గాలను వెంటాడుతోంది..పోలింగ్ కేంద్రాల ప్రిసైడింగ్ అధికారులు వారివారి డైరీల్లో నమోదు చేసిన వివిధ అంశాలు, ఓట్లు లెక్కింపు సమయంలో తలెత్తే సమస్యలకు సమాధానంగా చూపాల్సి న బాధ్యత ఉంది. అయితే కొందరు పీఓల వద్ద డైరీలు సక్రమంగా లేవని సమాచారం. ఈ నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రంలో సందేహాలు తెలేత్తే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇక్కడ మరో అంశాన్ని కీలకంగా గుర్తు చేసుకోవాల్సి న అవసరం ఉంది. పోలింగ్ కేంద్రాల్లో లోక్‌సభ, అసెంబ్లీ అభ్యర్థులకు సంబంధించిన ఈవీయంలలో ఓట్లు సమానంగా రాకపోతే ఆ విషయం పీఓలు డైరీలో ముందుగానే నమోదు చేసి ఉండాలి. ఈ విషయంలో కూడా లోపాలు లేకపోలేదనే వాదన వినిపిస్తోంది. ఎవరైనా పీఓలుడైరీలో నమోదు చేయకపోయి ఉంటే ఏం చేయాలనేది ఇక్కడ ప్రశ్నార్థకంగా మారనుంది.

**పోలింగ్ ప్రతులే ఆధారం:**
పోలింగ్ ముగిసిన తరువాత ఏ పోలింగ్ కేంద్రానికి ఆ కేంద్రంలో ఎంత మంది ఓటర్లున్నారు.. ఎంతమంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు.. తదితర వివరాలు ప్రిసైడింగ్ అధికారి నమోదు చేస్తారు. ఆ వివరాల కాపీపై ఆయన సంతకం పెట్టడంతో పాటు అన్ని పార్టీల పోలింగ్ ఏజెంట్లతో సంతకాలు పెట్టించుకుంటారు. ఆ తరువాత ఆ ప్రతులను ఏజెంట్లకు అందజేస్తారు. కౌంటింగ్ రోజు ఏదైనా సమస్య తలెత్తితే ప్రధాన పార్టీల అభ్యర్థులకు ఆ ప్రతులే ఆధారమవుతాయి..ఈ విషయమూ అధికారులు, ఉద్యోగులను మరింతగా కలవరపెడుతోంది..

# నిత్యన్నదాన వితరణకు లక్ష రూపాలయలు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు,మే27,ప్రభాతవార్త**
శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథకంనకు నంద్యాల జిల్లా వాస్తవ్యులు గాజుల లక్ష్మిదేవి కుటుంబ సభ్యులు రూ.1,00,016/-ల విరాళమును ఏఈఓ ఎం.ఫణిధర ప్రసాదుకు అందజేసారు.ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం దాతలు విరాళంను అందజేసారు.తదుపరి దాతలకు శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను దాతలకు అందజేసారు.

# మాంటీస్సొరి ఇండస్‌లో ప్రాంభమైన బజరంగ్ దళ్ కార్యకర్తల శిక్షణా శిబిరం



**కర్నూలు విద్య, మే 27, ప్రభాతవార్త:** విశ్వహిందూ పరిషత్‌లో యువ విభాగమైన "బజరంగ్ దళ్" దక్షిణాంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యకర్తల శిక్షణా శిబిరం 27వ తేది నుంచి జూన్ 2వ తేది వరకు జరుగుతుందని దక్షిణాంధ్ర రాష్ట్ర బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ తూముకుంట ప్రతాపరెడ్డి తెలిపారు. మాంటిస్సోరి గ్రూప్ పాఠశాలల అధినేత రాజశేఖర్ సహకారంతో డోన్ రోడ్డులోని ఇండస్ పాఠశాల నందు టి ప్రతాపరెడ్డి ఉపోద్ఘాతంతో ప్రారంభమయి 16 జిల్లాల నుండి 200 మంది యువ బజరంగ్ దళ్ కార్యకర్తలు శిక్షణా శిబిరానికి హాజరయ్యారు. శిక్షణా శిబిరాన్ని శ్రీశారదా పీఠం (కొలనుభారతి)స్వామి శ్రీ శివయోగేంద్ర భారతి తన ఆశీప్రసంగం చేస్తు భారతదేశం హిందూదేశంగా ఉంటూ రామరాజ్యం స్థాపన కోసం దేశ విధానమైన సర్వమత సమానత్వంతో పరిఢవిల్లాలని కోరుతూ నేడు ఇంత మంది భాతరదేశపు భవిష్యత్తు నిర్దేశకులైన హిందూ యువకులు ఈబజరంగ్ దళ్ శిక్షణా శిబిరంలో పాల్గొనడం చుస్తే భారతదేశం మొత్తం యువకులు ఇక్కడే ఉన్నట్టుగా ఆనందంగా ఉందన్నారు. ఇక్కడ జరిగే ఈ ఏడు రోజుల శిక్షణా శిబిరంలో యువకులకు దేశం పట్ల, ధర్మం పట్ల, చట్టాల పట్ల సనాతన ధర్మం పట్ల హిందూ సమాజానికి వచ్చే అన్ని సవాళ్ళను ఎదుర్కొనే శిక్షణ ఇస్తారన్నారు. ఇక్కడకు శిక్షణకు వచ్చిన ప్రతి కార్యకర్త శ్రద్ధగా ఇక్కడ నేర్పించేవన్ని నేర్చుకొని తమ తమ కార్యక్షేత్రాలలో సమర్థవంతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఆంధ్రప్రదేశ్ సంఘటనా మంత్రి శ్రీనివాసరెడ్డి, కో కనీ ్వనర్ పోలేపల్లి సందీప్, కోశాధికారి సందడి మహేశ్వర్, సహసేవా కన్వీనర్ గురుమూర్తి, రవి, పెంచలయ్య, కమ్మయ్య, పిచ్చయ్య చౌదరి, శశికుమార్, జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ, కార్యదర్శి మాళిగి భానుప్రకాష్, గిరిబాబు, గోవిందరాజులు రాజేష్, నగర అధ్యక్షులు టీసీ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# దాబాలలో జోరుగా మద్యం అమ్మకాలు

**పత్తికొండ,మే 27,ప్రభాతవార్త :**
పట్టణంలోని దాబాలలో మద్యం అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నాయి. మద్యం దుకాణాల్లో కూడా దొరకని బ్రాండ్లు దాబాలలో దొరుకుతుండడంతో మందుబాబులు దాబాలలో మద్యం తాగేందుకు క్యూ కడుతున్నారు. దీనిని ఆసరాగా చేసుకుని దాబా యజమానులు అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా దాబాలో మద్యం విచ్చలవిడిగా విక్రయిస్తున్నట్లు పట్టణ ప్రజలు,మందుబాబులు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా యధేచ్చగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. దాబాలలో మద్యం దొరుకుతున్నా అధికార యంత్రాంగం చూసిచూడనట్లుగా వ్యవహరిస్తుంటే ఇందులో అధికారుల చేతివాటం ఏమైనా ఉందా అని పట్టణ ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దాబాలలో అనుమతి లేకుండా మందు అమ్ముతుంటే అధికారులు అమాయకులను పట్టుకొస్తున్నారు తప్ప మందు అమ్మేవారిని పట్టుకోవడంలో అధికారులు విఫలం చెందుతున్నారన్నారు. దీంతో వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విస్తరించింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి దాబాలలో మద్యం అమ్మకాలు అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎన్టీఆర్ జయంతిని విజయవంతం చేద్దాం



**వెల్దుర్తి,మే27,ప్రభాతవార్త**
తెదేపా వ్యవస్థాపకుడు,దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు(ఎన్టీఆర్) జయంతి వేడుకలను విజయవంతం చేద్దామని జిల్లాతెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన సోమవారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈనెల28న మంగళవారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఈ వేడుకలను పత్తికొండ తెదేపా ఇంచార్జ్ కెఇ శ్యాంబాబు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమానికి మండలంలోని తెదేపా నాయకులు,కార్యకర్తలు,ఎన్టీఆర్ అభిమానులు హాజరు కావాలని ఆయన కోరారు.ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తామని అనంతరం తెదేపా నాయకులు,కార్యకర్తలతో కలిసి కేక్‌కటి ంగ్ ఉంటుందన్నారు.ఇదే విషయాన్ని మండల తెదేపా అధ్యక్షులు బలరాంగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రామాంజనేయులు,మల్లెపల్లి రమణారెడ్డి,గోవిందురెడ్డి,నాయుడు,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు



**శ్రీశైలంప్రాజెక్టు,మే27,ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)సోమవారంనాడు శ్రీనటరాజ డ్యాన్స్ అకాడమీ,కడప జిల్లా వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహగణపతిం,జయగణనాయక,ఓంనమ:శివాయా,ఆనందతాండవం,అయిగిరినందిని తదితర గీతాలకు శిరిషారెడ్డి,విజయ,రాశి,సాయికిరణ్,వజ్రదీప్ తదితరులు నృత్యప్రదర్శన చేసారు.ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయ నృత్యం,వాయిద్య సంగీతం,భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాదన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

# నాటుసారా తయారు చేస్తే రౌడిషీట్ ఓపెన్ చేస్తాం

**: చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు : యస్ఐ హరిప్రసాద్**



**కొత్తపల్లి,మే27,ప్రభాతవార్త :** మండలంలో నాటు సారా తయారు చేసిన అమ్మిన ఉపేక్షించేది లేదని అటువంటి వారిపై రౌడి షీట్ ఓపెన్ చేస్తామని కొత్తపల్లి యస్ఐ హరిప్రసాద్ హెచ్చరించారు. నల్లమల్ల అటవీ ప్రాంతం ఎర్రమఠం చెంచు గూడెం గ్రామ ఉత్తర దిక్కు సమీపంలో నాటుసారా బట్టిలపై సిబ్బందితో కలిసి దాడి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నాటు సారా తయారు చేసిన అమ్మిన ఉపేక్షించేది లేదని అటువంటి వారిపై రౌడి షీట్ ఓపెన్ చేస్తామని చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని హెచ్చరించారు.సోమవారం రాబడిన సమాచారం మేరకు నల్లమల్ల అటవీ ప్రాంతం ఎర్రమఠం చెంచు గూడెం గ్రామ ఉత్తర దిక్కు సమీపంలో నాటుసారా బట్టిలపై సిబ్బందితో కలిసి దాడి చేశామన్నారు. ఈ దాడిలో మండలంలోని ఎర్రమఠం గ్రామానికి చెందిన బోయ వెంకటస్వామి అనే వ్యక్తికి సంబంధించిన సుమారు 900 లీటర్ల బెల్లం వూటను ద్వంసం చేశామన్నారు. దీనితో పాటుగా 15 లీటర్ల నాటు సారాయి సీజ్ చేశామని మట్టి కుండలను,ప్లాస్టిక్ డ్రమ్ములను ద్వంసం చేశామన్నారు.బట్టి నిర్వహకుడు పోలిస్ ల రాకను గుర్తించి పరారయ్యాడన్నారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యస్ఐ హరిప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలిస్ సిబ్బంది ప్రసాద్ నాయక్,శేషారామ్ సింగ్‌లు పాల్గొన్నారు.

# ౯౦శాతం సబ్సీడీతో ఎరువులు,విత్తనాలు అందించాలి

**పత్తికొండ,మే 27,ప్రభాతవార్త**
కరువు మండలం కాబట్టి అధికారులు ఎరువులు,విత్తనాలు 90శాతం సబ్సీడీతో ఆర్‌బికెల ద్వారా పంపిణీ చేయాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య,తాలుక అధ్యక్షులు,గౌరవ అధ్యక్షులు పెద్దఈరన్న,కారన్నలు డిమాండ్ చేశారు. సోమవారం ఏపి రైతుసంఘం ఆద్వర్యంలో ఏడిఎ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# రాయితీ విత్తనాలలో రాళ్లు దర్శనం..



**ఆదోని,మే 27,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రాయితీ కింద రైతులకు అందించిన వేరుశనగ విత్తనాలలో రాళ్లు దర్శనమిస్తున్నాయి. అంతేకాక విత్తనాలు కూడా నాసిరకంగా ఉన్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. ఆదోని నయోజకవర్గానికి 2800క్వింటాళ్లు ప్రతిపాదన పంపగా 1010క్వింటాళ్లు మాత్రమే వచ్చాయని వచ్చిన వేరుశనగ విత్తనాలను రైతులకు అందచేశారు. అయితే ఈ సంచులలో కట్టెపుల్లలు,రాళ్లు ఉన్నాయని అలాగే విత్తనాలు కూడా చిన్నగా ఉన్నాయని రైతులు మండిపడుతున్నారు. ప్రభుత్వం రైతులకు రాయితీ విత్తనాలు అందిస్తామన్న మాటలకే పరిమితమైందేమో తెలియదు కానీ ప్రభుత్వం అందచేస్తున్న రాయితీ విత్తనాలలో పుల్లలు,రాళ్లు దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వం రాయితీ కింద అందించే విత్తనాలను న్యాణ్యమైన విత్తనాలను అందిస్తే బాగుంటుందని రైతులు వాపోతున్నారు.

# ముద్దాయి అరెస్టు

**దేవనకొండ,మే 27,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కరివేముల క్రాస్ రోడ్డు వద్ద సోమవారం తెర్నేకల్ గ్రామానికి చెందిన వాల్మీకి చంద్రశేఖర్ అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు సిఐ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి చంద్రశేఖర్ గత మూడు నెలల కిందట పొట్లపాడు గ్రామానికి చెందిన భాదితురాలును పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి నమ్మించి పెళ్లి చేసుకోకుండ మోసం చేసినందుకు సదరు మహిళ స్థానిక దేవనకొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కేసు దర్యాప్తులో భాగంగా ముద్దాయిని సిఐ శ్రీనివాసులు సిబ్బందితో కలిసి పంచాయతీ దారుల సమక్షంలో అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం పత్తికొండ జెఎఫ్‌సిఎం కోర్టుకు పంపినట్లు తెలిపారు.

# హరినగరంలో విద్యుత్ షాట్ సర్క్యూట్ ప్రమాదం



**నంద్యాల, మే 27, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల జిల్లా రుద్రవరం మండల పరిధిలోని హరినగరం గ్రామంలో విద్యుత్ షాట్ సర్క్యూట్ ప్రమాదంలో గుడిసె దగ్ధమైనట్లు గ్రామస్థులు తెలిపారు. ఈప్రమాదంలో లక్షరూపాయల విలువచేసే దుస్తులు, వంట సామాగ్రి, ధాన్యము కాళీ బూడిద అయ్యాయన్నారు. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన సవరం నాగరాజు అనే వ్యక్తి ఇంటిలో విద్యుత్ షాట్ సర్క్యూట్ ప్రమాదంలో మంటలు వ్యాపించి గుడిసె పూర్తిగా దగ్ధం అయిందన్నారు. సంఘటన గమనించిన గ్రామస్థులు సకాలంలో స్పందించి మంటలు అదపుచేశారన్నారు. కట్టుకున్న బట్టలతో బాధిత కుటుంబం అగ్నిప్రమాదం నుంచి బయటపడ్డారని వారికి ప్రభుత్వం తగిన ఆర్థికసాయం అందించి బాధితున్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

# శ్రీ ఉమామహేశ్వర్లకు వైభవంగా పల్లకి మహోత్సవం



**బనగానపల్లెరూరల్,మే27,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం నందు సోమవారం సందర్భంగా శ్రీ స్వామిఅమ్మవార్లకు వైభవంగా పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవ మూర్తులను అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి నందిమండపంలో వేంచేపుచేసి ప్రదోషకాల పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ స్వామివార్లకు శాస్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి మహోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకుడు మహేష్ శర్మ, అర్చకులు సత్యనారాయణశర్మ, లోకనాధ్‌శర్మ, దేవుడు, రాఘువేంద్ర శర్మ, ఆలయ సిబ్బంది రమేష్ బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అందరిలోనూ.. ఒకే ఉత్కంఠ..!

**- జూన్ 4న ఓట్ల లెక్కింపు**
**- మధ్యాహ్నం 12 గంటల తర్వాత ఫలితాలు వెల్లడి...**
**- తొలి ఫలితం మంత్రాలయం.... చివరి ఫలితం పాణ్యం...**
**- ఓట్ల లెక్కింపు ఏర్పాట్లలో అధికారులు నిమగ్నం**



(ఫైల్ ఫోటో)

**ఆదోనిలీగల్, మే27, ప్రభాతవార్త;**
సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ఈనెల 13న ముగిసింది. ఓటర్ల తీర్పు ఈవీఎం యంత్రాల్లో నిక్షిప్తమై రాయలసీమ యూనివర్సిటీలో స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రంగా ఉంది. ఓటరన్న తీర్పుకు నేటితో 15 రోజులు గడిచిపోయింది. విజేత ఎవరు...? పరాజితులు ఎవరు...? ఓటరు నాడి తెలియక అంతుచిక్కని అంచనాలతో అభ్యర్థులు, ముఖ్యమైన రాజకీయ నాయకులు తలలు పట్టుకుంటున్నారు. ప్రజా తీర్పునకు గడువు దగ్గర పడుతుంది. సరిగ్గా పదో రోజు అంటే.. జూన్ 4వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు ఓటరు తీర్పు ఎవరి పక్షమో తేలిపోతుంది. ఓట్ల లెక్కింపునకు జిల్లా ఎన్నికల అదికారి, కలెక్టర్ డాక్టర్ జి.సృజన పర్యవేక్షనలో ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. అదే క్రమంలో గెలుపు అంచనాలతో అభ్యర్థులు కుస్తీ పడుతున్నారు. రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కొందరు.... మళ్లీ వైసీపీ ప్రభుత్వమే వస్తుందని మరికొందరు పందేలు వేసుకుంటున్నారు. ఓటర్ల తీర్పు రావడానికి కౌంట్‌డౌన్ మొదలు కావడంతో ప్రధాన పార్టీల శ్రేణుల్లో ఉత్కంఠకు తెరలేచింది. కౌంటింగ్ కేంద్రాల్లో పక్కాగా పనిచేసేలా ఏజెంట్ల నియామకాల్లో ఆయా పార్టీల అభ్యర్థులు కుస్తీ పడుతున్నారు.

జిల్లాలో కర్నూలు లోక్‌సభ స్థానాలతో పాటు 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగాయి. మొత్తం 20,54,563 మంది ఓటర్లు ఉండగా, 15,70,007 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. జిల్లాలో సగటున 76.42 శాతం పోలింగ్ నమోదయ్యింది. రాయలసీమ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లలో ఈవీఎం యంత్రాలను మూడంచెల భద్రత నడుమ భద్రపరిచారు. అలాగే జిల్లాలో పోలింగ్ విధుల్లో పాల్గొనే ఉద్యోగులు 22,615 మంది ఉంటే... వారిలో 20,733 మంది తమ పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించు కున్నారు. 87.81 శతం నమోదయ్యింది. పోస్టల్ బ్యాలెట్‌బాక్సు లు కూడా జిల్లా ట్రెజరరీ ఆఫీసులో భద్రపరిచారు. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపునకు కలెక్టర్ జి.సృజన పర్యవేణలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రతి రౌండ్‌కు 14 టేబుళ్లు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం ఓట్ల లెక్కింపునకు 14 టేబుళ్లు, పార్లమెంట్ ఓట్ల లెక్కింపునకు 14 టేబుళ్లు ఏర్పాటు చేస్తారు. ప్రతి టేబుల్ వద్ద పర్యవేక్షకుడు, సహాయ పర్యవేక్షకుడు, మైక్రో అబ్జర్వర్ ఒకరు ఉంటారు. వీరి పర్యవేణలో అభ్యర్థులు, వారు నియమించిన ఏజెంట్ల సమక్షంలో ఈవీఎంలోని ఓట్లను లెక్కిస్తారు. ఈ ప్రక్రియను పరిశీలన కోసం కేంద్ర ఎన్నికల సంఘం నలుగురు పరిశీలకులను నియమించింది. కట్టుదిట్టమైన భద్రత మధ్య స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి ఈవీఎంలను ఓట్ల లెక్కింపు కేంద్రాలకు తరలించి ఓట్లను లెక్కిస్తారు.

**- మొదట పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు...**
ఓట్ల లెకి ్కంపు విధులకు హాజరయ్యే 1,174 మంది సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. జూన్ 4వ తేదీన ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుంది. 7 గంటలకే సిబ్బంది ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో విధుల్లో ఉండాలి. ఉదయం 5 గంటలకు కలెక్టరేట్ వద్ద కౌంటింగ్ సిబ్బందికి ప్రత్యేక బస్సు లు ఏర్పాటు చేశారు. మొదటగా పార్లమెంట్ అభ్యర్థులకు పోలైన పోస్టల్ బ్యాలెట్ ఓట్లు, ఆ తర్వాత అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తారు. గతంలో పోలిస్తే ఈ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ శాతం పెరిగింది. మొత్తం 20,733 ఓట్లు లెక్కించాల్సి ఉంది. ఎలాంటి అభ్యంతరాలు లేకపోతే ఉదయం 9 గంటల్లోపే పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యే అవకాశం ఉంది. ఆ తర్వాత ఈవీఎం యంత్రాల్లో ఓట్ల లెక్కింపు చేపడతారు. ప్రతి రౌండ్‌కు దాదాపు 20-30 నిమిషాలు పడుతుంది. లెక్కింపు ప్రక్రియ ఎలాంటి అభ్యంతరాలు, అవాంతరాలు లేకుండా సవ్యంగా సాగితే మొదటగా మంత్రాలయం నియోజకవర్గం తొలి ఫలితం, మధ్యాహ్నం ఒంటి గంటలోపు వస్తుంది. చివరగా పాణ్యం నియోజకవర్గం ఫలితం వస్తుంది. అఎంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పోలిర్‌స్టేషన్‌లను బట్టి రౌండ్లుగా విభజించారు. ప్రతి రౌండ్‌లో 14 పోలింగ్ కేంద్రాల్లో పోలైన ఓట్లను లెక్కిస్తారు. అసెంబ్లీ, పార్లమెంట్ పరిధిలోని ఓట్లను సమాంతరంగా లెక్కిస్తారు. నియోజకవర్గాల వారీగా ఉండే పోలింగ్ కేంద్రాల సంఖ్యను బట్టి మంత్రాలయం-17 రౌండ్లు, కర్నూలు, పత్తికొండ, ఆదోని-19 రౌండ్లు, ఎమ్మిగనూరు, కోడుమూరు-20 రౌండ్లు, ఆలూరు-21 రౌండ్లు, పాణ్యం-26 రౌండ్లలో ఓట్ల లెక్కింపు సాగుతుంది.



(ఫైల్ ఫోటో)

**- పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ఇలా....**
పోస్టల్ బ్యాలెట్ ఓట్లను పార్లమెంట్ స్థానానికి పోలైన ఓట్లన్నుప్రరరత్యేకంగా, అసెంబ్లీ స్థానాలకు పోలైన ఓట్లను అసెంబ్లీల వారీగా లెక్కిస్తారు. పార్లమెంట్ పరిధిలో పోసల్‌బ్యాలెట్ ఓట్లలెకి ంకపునకు అర్హత ఉన్న వాటిని 500 ఓట్లు చొప్పున ఒక కట్టగా కడతారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రంలో 14 టేబుళ్ల ఏర్పాటు చేసి పార్లమెంట్ అభ్యర్థులకు పోలైన పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తారు. ఆ తర్వాత అసెంబ్లీ నియోజకవర్గాల పోస్టల్ బ్యాలెట్ ఓట్లను ఆయా కౌంటింగ్ కేంద్రాల్లో లెక్కిస్తారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు తర్వాతే ఈవీఎం ఓట్లను లెక్కిస్తారు.ప్రరతి అసెంబ్లీ నియోజకవర్గం కౌంటింగ్ సెంటర్‌లో అసెంబ్లీకి 14, పార్లమెంట్‌కు 14 టేబుళ్ల ఏర్పాటు చేస్తారు. ప్రతి నియోజకవర్గం కౌంటింగ్ సెంటర్‌లో మైక్రో అబ్జర్వర్ఒకరు, రిటర్నింగ్ ఆఫీసర్ (ఆర్వో) ఒకరు, ఏఆర్‌వో ఒకరు, అసెంబ్లీ, పార్లమెంట్ ఓట్ల లెక్కింపునకు 28 మంది సూపర్‌ఐజర్లు, 28 మంది సహాయకులు, 28 మంది మైక్రో అబ్జర్వర్లు ఉంటారు. పోటీ చేసిన ప్రతి అభ్యర్థి తరపున ఏజెంట్లు ఉంటారు. ప్రతి రౌండ్ ఎన్నికల ఫలితాన్ని ఎన్నికల ఆర్వో పరిశీలించి సంతకం చేశక ఆ కాపీని అబ్యుజర్వర్ పరిశీలించి ఆ కాపీపై సంతకం చేసిన తర్వాత అధికారికంగా ప్రకటిస్తారు.



(ఫైల్ ఫోటో)

# భూరక్ష..మాకెందుకు శిక్ష..!

**:- రైతు లేకుండానే ఇష్టానుసారంగా కొలతలు**

**:- పచ్చని పల్లెల్లో భూపంచాయతీలు**

**:- వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శ్రీరాములు,కొండారెడ్డి**

**తుగ్గలి,మే 27,ప్రభాతవార్త :** రైతుల మధ్య భూ వివాదాలకు చరమగీతం పాడేలా రాష్ట్ర ప్రభుత్వం భూ హక్కు..భూరక్ష..పథకం ద్వారా భూములను రీసర్వే చేసిన సంగతి అటుంచితే ఈ పథకం ద్వారా రైతులకు కొత్త సమస్యలు తెరపైకి రావడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారని దీంతో పచ్చని పల్లెల్లో భూ పంచాయతీలు ఎక్కువయ్యాయని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శ్రీరాములు,కొండారెడ్డిలు అన్నారు. ఏపి రైతుసంఘం ఆద్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మండలంలోని తుగ్గలి,జొన్నగిరి,ఉప్పర్లపల్లి,సూర్యతాండ,బాటతాండలతో పాటు మరిన్ని గ్రామాల్లో భూసర్వేలో అవకతవకలు జరిగాయని తీవ్రంగా మండిపడ్డారు. రైతులు లేకుండానే ఇష్టానుసారంగా కొలతలు వేశారని ధ్వజమెత్తారు. దీంతో చాలామంది రైతన్నలు భూములు కోల్పోవాల్సిన దుస్థితి దాపరించిందన్నారు. భూసర్వే తర్వాత 1బి,అడంగల్‌లో ఉన్న భూముల విస్తీర్ణం,భూసర్వే తర్వాత తగ్గిపోయి రైతన్నలకు కష్టాలను తెచ్చి కంటతడిని తెప్పిస్తున్నాయని అన్నారు. దీంతో ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి రైతుల రికార్డులను పరిశీలించి భూసర్వేను మరలా చేయాలని వారు డిమాండ్



చేశారు. అనంతరం తహశీల్దార్ షర్మిలాకు వినతిని అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు,రైతు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాల కృతిమ కొరత సృష్టిస్తే లైసెన్స్ రద్దు చేస్తాం

- వ్యవసాయ అధికారి రవిప్రకాష్



**కోడుమూరు,మే 27, ప్రభాతవార్త :** త్వరలో ప్రారంభమయ్యే ఖరీఫ్ సీజన్‌లో విత్తన సాగు చేసుకునే రైతాంగానికి కోడుమూరు మండలంలో ఉండే ఎరువులు,సీడ్స్,క్రిమీ సంహారక మందుల దుఖాణదారులు కృత్తిమ కొరత సృష్టిస్తే లైసన్స్ రద్దు చేస్తామని కోడుమూరు మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన పట్టణంలోని విశ్వజిత్త్,రాఘవేంద్ర,కిరణ్ సీడ్స్ దుఖాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సీడ్స్ డీలర్లతో మాట్లాడారు. దుఖాణాల దగ్గరకు వచ్చే ప్రతి రైతుకు సరుకు కొన్న వాటికి తప్పని సరిగా బిల్లులు ఇవ్వాలని సూచించారు. అంతే గాక దుఖాణాలల్లో విత్తనాలను అధిక ధరలకు విక్రయించినా కృతిమ కొరత సృష్టించినాచర్యలుతీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

**సబ్సిడీపై వేరుశన విత్తనాలు పంపిణీ :** కోడుమూరు మండలం అమడగుంట్ల గ్రామ రైతు భరోసా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ రైతులకు వేరు శనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసుకునే రైతులకు 400 క్వింటాల వేరు శనగ విత్తనాలు వచ్చాయన్నారు. వీటిని ప్రభుత్వం 40 శాతం సిబ్సిడీతో రైతులకు విత్తనాలను అందజేస్తున్నామన్నారు. అదే విధంగా మరో నాలుగు రోజుల్లో కొర్ర,కందుల విత్తనాలను కూడా రైతులకు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్.బి.కె రఘునాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ



**దేవనకొండ,మే 27,ప్రభాతవార్త :** మండలంలోని కరివేముల,దేవనకొండ గ్రామాల నందు ఎరువులు,విత్తన దుకాణాలను మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పత్తి,ఆముదం,కంది విత్తనాలు నాణ్యత పరీక్ష కోసం విత్తన షాపుల నందు శాంపిల్ తీసి ల్యాబ్ టెస్టింగ్ కొరకు ల్యాబ్‌కు పంపడం జరిగిందన్నారు. అలాగే మండలానికి వేరుశనగ విత్తనాలు 2365క్వింటాళ్లు కేటాయించారన్నారు. ఇప్పటివరకు 2250క్వింటాళ్లు ఆర్‌బికెల ద్వారా పంపిణీ చేశామన్నారు. ఈ ఏడాది వేరుశనగ పంట సాగు విస్తీర్ణం పెరుగుతుందన్నారు. కావున ఇంకా 850క్వింటాళ్ల విత్తనాలు అదనంగా కేటాయించాలని జిల్లా అధికారులకు నివేదించడం జరిగిందని పేర్కొన్నారు. లూజు విత్తనాలు,లైసెన్స్ లేకుండ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుని క్రిమినల్ కేసులు పెడతామని తెలిపారు. విత్తనాలు కొన్న ప్రతి రైతు తప్పక బిల్ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు జయరాం,రంగన్న,యోగి పాల్గొన్నారు.

## సబ్సీడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ



**పెద్దకడుబూరు,మే 27,ప్రభాతవార్త :** రైతులకు సబ్సీడీ కింద అందించే వేరుశనగ విత్తనాలను సోమవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో స్థానిక ఆర్‌బికె కేంద్రాల నుండి మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో పాస్ పుస్తకం ఉన్న ప్రతి రైతుకు విడతల వారిగా 40శాతం సబ్సీడీతో వేరుశనగ విత్తనాలను అందిస్తామని ఈ విషయంలో ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం కేటాయించిన ధరలకే మండలంలో అన్ని ఆర్‌బికె కేంద్రాల వద్ద వేరుశనగ విత్తనాలను తమ సిబ్బంది అందించడం జరుగుతుందని ఆర్‌బికె కేంద్రాల వద్దకు వెళ్లి సబ్సీడీ విత్తనాలను తీసుకోవాలని రైతులను కోరారు. అధిక రేట్లకు బయట దొరికే విత్తనాలను కొనుగోలు చేయకుండ ప్రభుత్వం గుర్తింపు పొందిన సబ్సీడీ విత్తనాలను ప్రతి రైతు కొనుగోలు చేసి అధిక దిగుబడులు పొందాలని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. మరీ ముఖ్యంగా లక్షలాది రూపాయలు పెట్టుబడి వ్యవసాయం చేసి రైతులు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు కొనుగోలు చేయాలన్నారు. వేరుశనగ విత్తనాలతో పాటు మరికొన్ని రకాల సబ్సీడీ విత్తనాలు ఆర్‌బికె కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని వీటిని కూడా రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఈఓలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు విత్తనాలు,పంట రుణాలు ఇవ్వాలి



**దేవనకొండ,మే 27,ప్రభాతవార్త :** ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న సంద్బంగా రైతాంగానికి 90శాతం సబ్సీడీతో ఎరువులు,విత్తనాలు ఇవ్వాలని అలాగే బ్యాంకుల నందు ఎలాంటి షరతులు లేకుండా పంట రుణాలు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె మద్దిలేటిశెట్టి,కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి కె తిమ్మయ్య,సిపిఐ మండల కార్యదర్శి ఎం నరసరావులు డిమాండ్ చేశారు. సోమవారం ఏపి రైతు సంఘం ఆద్వర్యంలో రైతుసంఘం మండల ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు అధ్యక్షతన తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్న తరుణంలో ఇప్పటివరకు పూర్తిస్థాయిలో విత్తనాలు సరఫరా చేయడం లేదన్నారు. పంట రుణాలు ఇవ్వడం ప్రారంభించడం లేదన్నారు. అరకొరగా వర్షాలు పడుతున్నాయని రైతులకు అవసరమైన విత్తనాలు సరఫరా చేయడం లేదని ప్రభుత్వం నామమాత్రపు చర్యలు చేపట్టిందన్నారు. కావున తక్షణమే రైతులకు ఎరువులు,విత్తనాలు, పంట రుణాలు ఇవ్వాలని అలాగే పంటల భీమా,పంట నష్ట పరిహారం తక్షణమే ఇచ్చి రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల గౌరవ అధ్యక్షులు కండప్ప,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి రాజశేఖర్,సిపిఐ,ప్రజా సంఘాల నాయకులు రామాంజనేయులు,నాగరాజు,రవి, శ్రీనివాసులు,కోదండ, రామాంజి,భాష,రంగస్వామి, భాస్కర్,మహమ్మద్,అనుమప్ప,చంద్ర,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాల గుర్తింపును రద్దుచేయాలి
## -ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యూ




**కర్నూలు విద్య, మే 27, ప్రభాతవార్త:** అంగట్లో సరుకులు లాగా పాఠ్యపుస్తకాలు, దుస్తులు అమ్ముతూ, అక్రమ అడ్మిషన్లు చేస్తున్న నారాయణ పాఠశాలను సీజ్ చేయాలని పిడిఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె భాస్కర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి సోమన్న, ఏఐఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి ఏ నాగరాజులు డిమాండ్ చేశారు. నగరంలోని ఎల్కూర బంగ్లాలో ఉన్న నారాయణ పాఠశాల నందు విద్యార్థి సంఘాలు పిడిఎస్‌యు, ఏఐఎస్ఎఫ్, ఏఐఎస్ఏ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ధర్నానుద్ధేశించి పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె భాస్కర్, జిల్లా అధ్యక్షులు డి సోమన్న, ఏఐఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి ఏ నాగరాజులు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో విద్యా అకాడమిక్ ఇయర్ ప్రారంభం కాకపోయినా ప్రభుత్వం జిఓ నం.1.99 ప్రకారం అడ్మిషన్ ్స ప్రారంభించకూడదు. కానీ కర్నూలు నగరంలో నారాయణ పాఠశాలలు అక్రమంగా అడ్మిషన్లు చేస్తు టెక్నో, ఈటెక్నో ఒలంపియాడ్, సిఏ కోర్సుల పేరుతో అక్రమంగా అడ్మిషన్లు చేసుకుంటున్నారన్నారు. పాఠశాలల్లోనే పాఠ్యపుస్తకాలను, దుస్తులను అమ్ముతూ విద్యాలయాలను వ్యాపారసంస్థగా మారుస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. నారాయణ విద్యాసంస్థల గుర్తింపును రద్దుచేస్తు యాజమాన్యం మీద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన కల్లూరు ఎంఈఓ వనజ కుమారికి వినతిపత్రం సమర్పించారు. స్పందించిన ఎంఈఓ పాఠశాలను సందర్శించి రిపోర్టును డిఈఓ అందించి పాఠశాల మీద చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగార్జున, పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు రమణ, నగర అధ్యక్షులు దామోదర్, ఏఐఎస్ఎఫ్ నగర కోశాధికారి అశోక్, నగర నాయకులు నవనీత్ తదితరులు పాల్గొన్నారు.

## పగిడ్యాల గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరము



**పగిడ్యాల, మే 27, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాల గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ ఆధ్వర్యంలో సోమవారం వేసవి విజ్ఞాన శిబిరము నిర్వహించారు. గ్రంథాలయ అధికారిణి విద్యార్థులకు కథల పుస్తకాలు చదివించారు.ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ మాట్లాడుతూ విద్యార్థులు రూ. 50లు చెల్లించి సభ్యత్వము తీసుకోవాలన్నారు. తీసుకున్న వారు మీకు నచ్చిన పుస్తకం ఇంటికి తీసుకునిపోవచ్చన్నారు. ప్రతి విద్యార్థి తప్పకుండా సభ్యత్వం తీసుకోవాలన్నారు.విక్రయ్- భేతాళకథలలోని " తెలివైన కోతి "అనే కథను విద్యార్థులచేత చవివించిదానిలోని నీతిని గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ వివరించారు. విద్యార్థులకు క్యారమ్స్,రింగ్ ఆట, క్రికెట్ ఆటలు ఆడించారు. విద్యార్థులకు బిస్కెట్లుఅందజేశారు. వేసవి విజ్ఞాన శిబిరములో 16మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సీడి విత్తనాలు
## పూర్తిగా ఇవ్వాలి: రైతు సంఘం డిమాండ్..



**కోసిగి, మే 27, ప్రభాతవార్త :** రానున్న ఖరీఫ్ సీజన్‌కు సంబందించి రైతులకు పూర్తి సబ్సీడి కింద విత్తనాలను అందజేసి రైతులను ఆదుకోవాలనిఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేసింది.. సోమవారం రైతు సంఘం అధ్యక్షులు మూకప్ప ఆధ్వర్యంలో సిపిఐనాయకులు, కార్యకర్తలు, రైతులు స్థానిక రెవిన్యూ సిబ్బందికి వినతి పత్రంను అందించారు.. ఈ సందర్భంగా సిపిఐమండల కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ మొదలు కాక మునుపై వర్షాలు అధికంగా కురుస్తున్నాయని,దీంతో రైతులు తమ పొలాలను చదును చేసుకుని విత్తనాలను విత్తేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.. అయితే విత్తనాలుకొనుగోలు చేసేందుకు రైతులు ఆర్థికంగా కష్టపడాల్సి వస్తోందని, దీంతో సకాలంలో విత్తనాలు కొనుకోలేక సాగు చేయలేకఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు.. కావున ఉన్నతాధికారులు స్పందించి రైతులకు పూర్తి సబ్సీడి కింద రాయితీవిత్తనాలు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేసారు..ఇంకా ఉచిత బీమా పథకం నగదు చాలా మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి పడలేవని, వెంటనే వాటిని కూడా రైతులకు అందించాలన్నారు.. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని రెవిన్యూ సిబ్బందికి అందించారు.. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సిద్ధప్ప, నరసింహులు, భీమయ్య, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌ఏకు మంత్రి పదవి వరించాలని ప్రత్యేక పూజలు



**మంత్రాలయం,మే 27,ప్రభాతవార్త:** మంత్రాలయం ఎంఎల్ఏ వై.బాలనాగరెడ్డికి మంత్రి పదవి వరించాలని కోరుతూ మంత్రాలయం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా వైసిపి నాయకులు,కార్యకర్తల ఆధ్యక్షతన పాతూరులో వెలసిన శ్రీ రామలింగేశ్వరస్వామి,వీరభద్రస్వామి,వెంకటేశ్వరస్వామి,గ్రామదేవత మంచాలమ్మ,శ్రీ రాఘవేంద్రస్వామి మఠం ముందుభాగంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జూన్ 4వ తారీఖున వైసిపి దెబ్బకు కూటమి గల్లంతవ్వడం ఖాయమన్నారు.రెండోసారి జగన్‌మోహన్‌రెడ్డి సిఎం ఖావడం ఖాయమన్నారు.గతంలో వరుసగా మూడుసార్లు ఎంఎల్‌ఏగా విజయం సాధించిన బాలనాగిరెడ్డి నాలుగవసారి కూడా ఎంఎల్‌ఏగా విజయం సాధిస్తారన్నారు.రాబోయే వైసిపి ప్రభుత్వంలో మంత్రి పదవి తప్పకుండా వరించాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశామన్నారు.101 టెంకాయలు సమర్పించి మొకు ్కలు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున,వికెసి రాఘవేంద్ర,ఉప సర్పంచ్ పరమేష్,వీరనాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన



**చాగలమర్రి,మే27,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చాగలమర్రిలోని గురురాఘవేంద్ర ఉన్నత పాఠశాలలో ఆళ్లగడ్డకు చెందిన డాక్టర్ ఎస్.వెంకటసుబ్బారెడ్డి ఆసుపత్రి, ఎముకలు, కంటి మరియు ట్రామ కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో సుమారు 150 మంది రోగులకు ఎముకల వ్యాధి వైద్యులు టి.ఎన్.లక్ష్మిరెడ్డి, కంటి వైద్యనిపుణులు చంద్రిక, చక్కెర వ్యాధి నిపుణులు డాక్టర్ యశ ్వంత్‌రెడ్డిలు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ప్రతి రోజు మనిషికి రెండు గంటల చొప్పున వ్యాయమం చేస్తూ తదనుగుణంగా వచ్చే మార్పులను బట్టి ఆరోగ్య సూత్రాలను పాటించాలన్నారు. ఎముకలకు సంబంధించిన వ్యాధులు వస్తే ఆళ్లగడ్డలో వెంకటసుబ్బారెడ్డి ఆసుపత్రి నందు సంప్రదించాలన్నారు. కీళ్లనొప్పులకు పీఆర్‌సీ మరియు గుజ్జు ఇంజక్షన్, ఆర్థోస్కోపిక్, ఫిజియోథెరపి, నడుం నొప్పికి ఇంజక్షన్లు, కీళ్ల మార్పిడికి ఆపరేషన్లు ఉచితంగా చేయబడునని డాక్టర్ లక్ష్మిరెడ్డి తెలిపారు. అలాగే కంటికి, చకె ్కర వ్యాధులకు ప్రత్యేకంగా చూడబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గురురాఘవేంద్ర హైస్కూల్ కరస్పాండెంట్ సుదర్శన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపు సమయంలో జాగ్రత్తగా ఉండాలి



**మంత్రాలయం,మే 27,ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సమయంలో అధికారులు జాగ్రత్తగా ఉండాలని రిటర్నింగ్ ఆఫీసర్ మురళి అన్నారు.సోమవారం స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో అధికారులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కౌలింగ్ సమయంలో అధికారులు సకాలంలో వారివారి గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు.ఎవరికి కేటాయించిన విధిని వారు సక్రమంగా నిర్వర్తించాలన్నారు.కౌతాళం,కోసిగి,పెద్దకడబూరు,మంత్రాలయం మండలాల్లోని గ్రామ సేవకులు,విఆర్‌ఓలు,ఆర్‌ఐలు,జూనియర్ అసిస్టెంట్‌లకు తగిన సలహాలు,సూచనలు తెలియజేశారు. తహశిల్దార్ శ్రీధర్‌మూర్తి నాలుగు మండలాల అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు పూర్తిస్థాయిలో విత్తనాలు సరఫరా చేయాలి




**నందికొట్కూరు,మే 27,ప్రభాతవార్త:** ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నందున రైతులకు పూర్తిస్థాయిలో విత్తనాలు సరఫరా చేయాలని సిపిఐ ఏపి రైతు సంఘ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్తానిక రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా చేసి డిప్యూటి తహసిల్దార్ సత్యానారాయణకు వినతి పత్రం అందజేశారు. అనంతరం రైతు సంఘం జిల్లా నాయకులు పి.వేంకటేశ్వర్లు మాట్లాడుతు రైతులకు, కౌలురైతులకు తక్షణమే మొక్కజొన్న, పత్తి, మినుము, కంది, వేరుశెనగ తదితర పంటలకు 90 శాతం సబ్సిడితో నాణ్యమైన విత్తనాలను ఇవ్వాలని, అలాగే కల్తి విత్తనాలు అమ్మేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ కింద ఇచ్చేటటువంటి రుణాన్ని ఎకరాకు లక్ష రూపాయలు పెంచి ఇవ్వాలని, కరువు ప్రాంతాల్లో బ్యాంకులు రుణాలను రీ షెడ్యూలు చేయాలి, నూతనంగా ఏర్పడే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు లక్షలు ఋణమాఫీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు,స్వాములు, వెంకటస్వామి, లక్ష్మిదేవి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సప్లమెంటరీ పరీక్షలకు 24 శాతం హాజరు
## -గైర్హాజరయిన విద్యార్థుల సంఖ్య అధికం

**నంద్యాల విద్య, మే 27, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా పదవతరగతి సప్లమెంటరీ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. నంద్యాల జిల్లాలో పరీక్షకు హాజరయిన వారి సంఖ్య కంటే గైర్హాజరయిన విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండడం విశేషం. ఇంగ్లీషు పరీక్ష అయినప్పటికి పరీక్ష రాయడానికి విద్యార్థులు ఎందుకు అనాసక్తి చూపుతున్నారో అర్థం కాని పరిస్థితి. ఫెయిల్ అయిన విద్యార్థుల తల్లిదండ్రులతో అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పిలిపించి మాట్లాడడంలో ఎందుకు విఫలమయ్యారో విద్యాశాఖాధికారుల నిర్లక్ష్యం కనబడుతుందని విద్యాభిమానులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంగ్లీషు పరీక్ష సోమవారం ప్రశాంతంగా నిర్వహించినట్లు డిఈఓ సుధాకర్‌రెడ్డి తెలుపుతూ గణాంకాలు వివరించారు. నంద్యాల జిల్లాలోని 27 పరీక్షా కేంద్రాల్లో 1446 మంది విద్యార్థులు పరీక్షకు ధరఖాస్తు చేసుకోగా కేవలం 341 మంది విద్యార్థులు అంటే 24 శాతం మంది పరీక్షకు హాజరయ్యారు. గైర్హాజరయిన వారి విద్యార్థుల సంఖ్య 1105 మంది విద్యార్థులున్నారు. శనివారం జరిగిన హిందీ పరీక్షలో సైతం నంద్యాల జిల్లాలో కేవలం 36 శాతం మంది మాత్రమే హాజరయ్యారు. హిందీ సబ్జెక్టుకు సంబంధించి 1217 మాత్రమే హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా మూడు ఫ్లయింగ్ స్వా ్కడ్ టీమ్‌లు పది పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. కర్నూలు జిల్లాలో పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఎలాంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని జిల్లా విద్యాశాఖాధికారి కె సామ్యూల్ తెలిపారు.

# ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపుకు పటిష్ట ప్రణాళిక

## - జిల్లా ఎన్నికల అధికారి కలెక్టరు డా.కె శ్రీనివాసులు



**నంద్యాల, మే 27, ప్రభాతవార్త ప్రతినిధిః** వచ్చేనెల 4వ తేదిన చేపట్టనున్న సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పక్క ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టరు డా.కె శ్రీనివాసులు, కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారి రాజీవ్‌కుమార్‌కు నివేధించారు. ఢిల్లీలోని కేంద్ర ఎని ్నకల కమిషన్ కార్యాలయం నుండి సోమవారం కేంద్ర ఎన్నికల అధికారులు జ్ఞా నేష్‌కుమార్, డా.సుఖ్బిర్‌సింగ్ సందులతో కలిసి కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారి రాజీవ్‌కుమార్ వివిధ రాష్ట్రాల ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులతో విడియో కాన ఫ్రరెన్స్ ద్వారా ఎన్నికల ఓట్ల కౌంటింగ్ ప్రక్రియపై దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంగా కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్ మాట్లాడుతూ జూన్ 4న నిర్వహించనున్న ఓట్ల లెకి ్కంపు కార్యక్రమాన్ని పూర్తి పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్టమైన ప్రణాళికతో నిర్వహించాలని రాష్ట్రాల ఎన్నికల అధికారులు రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో మినహా పలు రాష్ట్రాల్లో ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సిబ్బంది ప్రశాంత వాతావరణంలో నిర్వహించారని ఎటువంటి సమస్యలు లేకుండా పోలింగ్ నిర్వహించిన ఎన్నికల సిబ్బందిని ఈసందర్భంగా రాజీవ్ కుమార్ అభినందించారు. అదేస్ఫూర్తితో ఎటువంటి శాంతిభద్రత సమస్య లేకుండా కౌంటింగ్ ప్రక్రియను పూర్తిచేసేందుకు రిటర్నింగ్ అధికారులు పక్క ప్రణాళిక సిద్ధం చేసుకొని అమలు చేయాలన్నారు. కౌంటింగ్ కొరకు నియమించిన సిబ్బందికి పూర్తిస్తాయిలో శిక్షణ అందించాలన్నారు. ఈవిఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూంల వద్ద భద్రతను రిటర్నింగ్ అధికారులు ప్రతిరోజు సందర్శించాలన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపునకు చర్యలు చేపట్టామన్నారు.

# ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు - జిల్లా ఎస్పీ

- స్ట్రాంగ్ రూం పరిసరాల్లో ప్రాంతాల్లో 144సెక్షన్

- కేంద్ర సాయుధ బలగాలో కవాతు నిర్వహించిన జిల్లా ఎస్పీ

**బనగానపల్లె,మే27,ప్రభాతవార్త:** ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారి పైనను చర్యలు తప్పవని నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి బనగానపల్లె పట్టణంలో కేంద్ర సాయుధ బలగాలు, స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి బనగానపల్లె పోలీస్‌స్టేషన్ నుంచి నవాబ్ సర్కిల్, ఆస్థానం రోడ్డు, ఎస్‌బీఐ రోడ్డు, ఎమ్మెల్యే హౌస్, ఫైర్ ఆఫీస్, పోలీస్‌స్టేషన్ వరకు పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో జూన్ 4వ తేది జరగనున్న ఎన్నికల కౌంటింగ్‌ను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో ఎటువంటి అల్లర్లు, గొడవలు జరగకుండా ఉండేందుకు, ప్రజలకు భరోసా కల్పించేందుకు ఈ పోలీస్ కవాతు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి గ్రామపెద్దలు, ప్రజలతో మమేకమై గ్రామాల్లో అందరు వివాదాలకు దూరంగా ఉండాలని, శాంతియుతంగా మెలగాలని, జిల్లా మొత్తం 30 పోలీస్‌యాక్ట్ అమలులో ఉందని మరియు ఈవీఎంలు ఉంచిన స్ట్రాంగ్ రూం పరిసర ప్రాంతాల్లో 144సెక్షన్ అమలులో ఉందని తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ జూన్ 4వ తేదిన కౌంటింగ్ కేంద్రాలకు ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులు మరియు వారి ఏజెంట్లు మినహా ఇతరులు ఎవరు అనవసరంగా కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలకు రావద్దని ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు మరియు వారికి సంబంధించిన వ్యక్తులు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు చేయరాదని హెచ్చరించారు. అలాగే క్రాకర్స్ కాల్చుటకు ఎలాంటి అనుమతిలేదని, రౌడీషీటర్లు, నేరచరిత్ర కలిగిన వ్యక్తుల పై నిఘా ఉంచడం జరిగిందని జిల్లాలోని ప్రజలందరూ వివాదాలకు దూరంగా ఉండాలని, శాంతియుతంగా మెలగాలని కోరారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో



జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ కె.ప్రవీణ్ కుమార్, డీఎస్పీ వై.శ్రీనివాసరెడ్డి, ట్రైనీ డీఎస్పీ రఘువీర్, సీఐలు గంటా సుబ్బారావు, తిమ్మారెడి ్డ, సుధాకర్‌రెడ్డి, ప్రీయతమ్‌రెడ్డి, ప్రవీణ్ కుమార్, ఎస్ఐలు పి.రామిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, తిరుపాలు, ట్రెజర్ సబ్‌ఇన్‌స్పెక్టర్ హర్షవర్ధన్‌రెడ్డి, స్థానిక పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదోని నియోజకవర్గానికి సంబంధించి 14టేబుళ్లు 19రౌండ్లు

:- కౌంటింగ్ సిబ్బంది ముందు రోజే హాజరు కావాలి

:- ఎన్నికల అధికారిసబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ



**ఆదోని,మే 27,ప్రభాతవార్త :** జూన్ 4వ తేదీన జరిగే ఎన్నికల చివరి దశ కౌంటింగ్ నిర్వహణకు సంబంధించి కౌంటింగ్ సిబ్బంది ముందు జూన్ 3వ తేదీన రాయలసీమ యూనివర్సిటీలో కౌంటింగ్ సిబ్బంది హాజరు కావాలని ఎన్నికల అధికారి/సబ్ కలెక్టర్ శివనారాయణశర్మ పేర్కొన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల విధులకు కేటాయించిన సిబ్బందికి సబ్ కలెక్టర్ ఆద్వర్యంలో శిక్షణ కార్యక్రమం న్విహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 4న జరిగే ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి కౌంటింగ్ సిబ్బంది ముందురోజే హాజరు కావాలన్నారు. కౌంటింగ్ సిబ్బందిని రాండమజేషన్ ద్వారా నియోజకవర్గాలకు,టేబుల్‌లకు సిబ్బందిని కేటాయించడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ కేంద్రంలో సెల్‌ఫోన్ అనుమతి లేదన్నారు. నియోజకవర్గంలో 256పోలింగ్ కేంద్రాలు ఉండగా కౌంటింగ్‌కు సంబంధించి 14టేబుళ్లు 19రౌండ్లు కౌంటింగ్ ఉంటుందన్నారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్‌కి సంబంధించిన ఓటింగ్ లెక్కింపు జరుగుతుందని అనంతరం ఈవిఎం మిషన్స్ కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందన్నారు. ఈవిఎం మిషన్స్ కౌంటింగ్ పూర్తయిన తర్వాత నిబంధనల ప్రకారం ఈవిఎం మిషన్ సీలింగ్ చేసి భద్రపరచడం జరుగుతుందన్నారు. విధుల్లో అప్రమత్తంగా ఉండి విజయవంతం చేయాలన్నారు. నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై శాఖాపరమైన చర్యలు,క్రిమినల్ కేసులు నమోదవుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ హాసీనా సుల్తానా,కార్యాలయ పరిపాలనాధికారి శేషయ్య,ఇంచార్ ్జ ఎంపిడిఓ విజయశేఖరరావు,డిఎల్‌పిఓ కార్యాలయ పరిపాలనాధికారి వీరభద్రప్ప,డిప్యూటీ తహాశీల్దార్లు రామేశ్వర్‌రెడ్డి,వీరభద్రగౌడ్,వలిభాష,దీప,వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పర్లపల్లిలో విద్యుత్ నిలిపివేత..

### - సబ్‌స్టేషన్ ఎదుట గ్రామస్తులు ధర్నా



**తుగ్గలి,మే 27,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉప్పర్లపల్లి గ్రామంలో గత మూడురోజుల నుండి విద్యుత్ సరఫరా లేకపోవడంతో ఆ గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతుండడంతో తద్వారా ఉప్పర్లపల్లి గ్రామానికి వెంటనే విద్యుత్ సరఫరా అందించాలని సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు అన్నారు. సోమవారం మండల పరిధిలోని జొన్నగిరి విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట గ్రామస్తులతో కలిసి సిపిఎం పార్టీ ఆద్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ గత మూడురోజుల నుండి గ్రామంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. విద్యుత్ అధికారులకు పలుమార్లు విన్నవించినా వారు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని అధికారులపై మండిపడ్డారు. రాత్రి,పగలు విద్యుత్ లేకపోవడంతో ఉప్పర్లపల్లి గ్రామం చీకటిలో మగ్గాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. చుట్టూ గ్రామాల్లో కరెంటు ఉన్నప్పటికీ కేవలం ఉప్పర్లపల్లి గ్రామంలో విద్యుత్ ఎందుకు లేదో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి గ్రామంలో విద్యుత్ సరఫరాను వెంటనే కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## పదవతరగతి అడ్వాన్స్‌డు సప్లమెంటరీ పరీక్షకు 975 విద్యార్థులు గైర్హాజరు

**కర్నూలు విద్య, మే 27, ప్రభాతవార్తః** జిల్లాలో పదవతరగతి అడ్వాన్స్‌డు సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈపరీక్షలకు గాను సోమవారం నిర్వహించిన పరీక్షకు కర్నూలు జిల్లా నుండి 2107 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా 1132 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. 975 మంది విద్యార్థిని విద్యార్థులు గైర్హాజరయినట్లు పేర్కొన్నారు. ఈపరీక్షలను పర్యవేక్షించడానికి జిల్లాలో జిల్లా విద్యాశాఖాధికారి 2 పరీక్షా కేంద్రాలను, ఫ్లయింగ్ స్క్వాడ్స్ 17 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఎటువంటి మాల్‌ప్రాక్టిస్ కేసులు నమోదు కాలేదని జిల్లా విద్యాశాఖాధికారి తెలియజేశారు.

## టి.డి.పి.నాయకుడు మృతి



**కొత్తపల్లి,మే 27,ప్రభాతవార్త:** మండల పరిధిలోని నందికుంట గ్రామ మాజీ సర్పంచ్ రమణమ్మ భర్త టిడిపి నాయకులు పైరెడ్డి పుల్లారెడ్డి సోమవారం మృతిచెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే నియోజకవవర్గం టిడిపి ఇన్‌జార్జ్ సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి గిత్తా జయసూర్య మృతదేహాన్ని సంధర్శంచి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్తానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదబాదితులను ప్రభుత్వం తరుపున అదుకుంటాం




**నంద్యాల, మే 27,ప్రభాతవార్తప్రతినిధి :**
నంద్యాల పట్టణంలో నాగుకట్ట వీదిలో అగ్ని ప్రమాదము చోటు చేసుకోవడముతో మూడు దుఖాణాలు అగ్నికి అహుతి అయ్యాయి.దీనితో బాదితులు అగ్నిమాపక కేంద్రమునకు సమాచారము ఇవ్వగా సిబ్బంది వచ్చిమంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదములో బట్టదుఖాణముఉన్న విలువైన వస్త్రాలు, వస్తువులు, సామాగ్రి కాలి బూడిద అయ్యాయి.అనంతరము ఎమ్మెల్సి ఇసాకుభాష అగ్ని ప్రమాదాము జరిగిన చోటకు వెల్లి అక్కడ సంఘటను పరిశీలించారు అనంతరము అయన మాట్లాడుతూ ఎవరు అదౌర్యపడ వద్దని ప్రభుత్వం తరుపున బాదితులను అదుకుంటామని హామీ ఇచ్చారు.



## హరిప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిన కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి



**బేతంచెర్ల, మే 27, ప్రభాతవార్తః** మండల పరిధిలోని రుద్రవరం గ్రామంలో రెండు రోజుల క్రితం జరిగిన ఘర్షణలో మృతిచెందిన టిడిపి నాయకుడు బాణాల హరిప్రసాద్ కుటుంబాన్ని టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు, డోన్ నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయ సూర్యప్రకాష్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. ఈసందర్భంగా జయసూర్యప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో వ్యక్తిగత కక్ష్యలు, రాజకీయ కక్ష్యలకు స్వస్తిపలికి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని హితువు పలికారు. హరిప్రసాద్ కుటుంబానికి అన్నిరకాలుగా పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు టిడిపి మండల కన్వీనర్ ఉన్నం యల్లా నాగయ్య, న్యాయవాది భాస్కర్‌రెడ్డి, ఎరుకలి చెరువు శివ, పోలూరు రాఘవరెడ్డి, షేక్షావలి చౌదరి, ఉన్నం సుధాకర్, ఉన్నం చంద్రశేఖర్, బుక్కాపురం లక్ష్మన్న, కృష్ణుడు, శేషి కుమారప్ప, వెంకటరాముడు, సురేష్ తదితరులున్నారు.

## ఇంటర్ పరీక్షలు ప్రశాంతం 987 మంది విద్యార్థులు గైర్హాజరు

**నంద్యాల విద్య, మే 27, ప్రభాతవార్తః**
ఉమ్మడి కర్నూలు, నంద్యాల్లో ఇంటర్మీడియట్ మొదటి రెండు సంవత ్సరాల పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఆర్ఐఓ ఎస్ఎస్వి గురువయ్య శెట్టి, డివిఈఓ సునీతలు తెలిపారు. ఉదయం జరిగిన మొదటి సంవత ్సరం పరీక్షల్లో 10601 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా 10182 మంది విద్యార్థులు హాజరయ్యారు. 414 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. నంద్యాల మొదటి సంవత ్సరం విద్యార్థుల్లో 5775 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా 5484 మంది విద్యార్థులు హజరాయ్యరు. 289 మంది గైర్హాజరయా ్యరు. రెండవ సంవత ్సరం పరీక్షలు సాయంకాలం జరిగాయి. 3218 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా 3049 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. 169 మంది గైర్హాజరయ్యారు. నంద్యాల్లో 1752 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా 1665 మంది విదా ్యర్థులు హాజరయ్యారు. 87 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఎటువంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని ఆర్ఐఓ గురువయ్యశెట్టి తెలిపారు.

## గౌరిగోపాల్ హాస్పటల్‌లో సిపిఆర్‌పై అవగాహన



**కర్నూలు న్యూసిటి, మే 27, ప్రభాతవార్తః** అత్యవసర పరిస్థితుల్లో మనిషి ప్రాణాలు కాపాడేందుకు సిపిఆర్ చేసే విధానంపై ప్రతిఒక్కరికి కనీస అవగాహన ఉండాలని కరూ ్నలు నగరంలో ప్రముఖ గౌరిగోపాల్ హాస్పటల్ వైద్యులు తెలిపారు. అంతర్జాతీయ అత్యవసర చికిత్స దినోత ్సవం సందర్భంగా గౌరిగోపాల్ హాస్పటల్‌లో సిపిఆర్‌పై ఆసుపత్రి సిబ్బందికి అవగాహన కల్పించారు. సిపిఆర్ ఏవిధంగా చేసి పేషెంట్ ప్రాణాలు ఎలా కాపాడాలో వివరించారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ గుండెజబు ్బలు వయసుతో నిమిత్తం లేకుండా వస్తున్నాయన్నారు. ఎంతో మంది ఉన్నట్టు ఉండి గుండె సంబంధించిన జబ్బులతో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. హార్ట్ అటాక్ వచ్చిన సమయంలో ఆసుపత్రికి వెంటనే తీసుకెళ్లలేని సందర్భంలో సిపిఆర్ చేసి ప్రధమ చికిత్సను అందించాలన్నారు. అనంతరం సమీప అసుపత్రికి తరలించాలని సూచించారు. అకస్మాత్తుగా గుండెపోట్ల నుండి ప్రజలను రక్షించేందుకు అన్ని వర్గాల ప్రజలకు దీనిపై అవగాహన ఉండాలన్నారు. తమ గౌరిగోపాల్ హాస్పటల్ అధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని వైద్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో డా.శివశంకర్‌రెడ్డి, డా.మాలకొండయ్య, డా.ఖాద్రి, డా.చంద్రశేఖర్, డ్యూటి డాక్టర్లు, నర్సులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## డిస్ వైర్లు మరమ్మతులు చేస్తూ విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తి మృతి





**గడివేముల, మే27, ప్రభాతవార్త;** డిస్ వైర్లు మరమ్మతులు చేస్తూ ఓ వ్యక్తి విద్యుత్ ఘాతానికి గురై ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గడివేముల మండలం పెసరవాయి గ్రామానికి చెందిన డిస్ కేబుల్ టీవీ ఓనర్ వాసుదేవరెడ్డి సోమవారం విద్యుత్ ఘాతానికి గురై మృతిచెందాడు. గ్రామ సమీపంలో వాసుదేవరెడ్డి డిస్ వైర్లకు మరమ్మతులు చేస్తూ ఉండగా విద్యుత్ వైర్లు అతని చేతికి తగలగా, వెంటనే విద్యుత్ షాక్‌కు గురై కింద పడిపోయాడు. స్థానికులు వచ్చి చూడగా అప్పటికే వాసుదేవరెడ్డి మృతిచెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు చెప్పారు.